# NORTHERN POWER DISTRIBUTION COMPANY OF TELANGANA LIMITED




# REPLIES TO
# THE OBJECTIONS / SUGGESTIONS RAISED ON ARR & WHEELING CHARGES PROPOSALS FOR DISTRIBUTION BUSINESS FOR THE 3RD CONTROL PERIOD AND ARR & TARIFF PROPOSALS FOR RETAIL SUPPLY BUSINESS FOR FY 2015-16

# INDEX


| Sl.No. | Name of the Objector | Group/Individual | Page No. |
|---|---|---|---|
| | Sarvasri | | |
| 1 | Kotturi Raju,5-72 Eleti ramayappally,Chityala,Warangal (BKS) | Individual | 1 - 8 |
| 2 | Kodela Sammaiah,Chityala,Warangal (BKS) | Individual | 9 - 10 |
| 3 | Kura Surender Reddy,Chityala,Warangal (BKS) | Individual | 11 |
| 4 | R Ranjit Kumar,State Consumer Coordination Council | Group - "A" | 12 |
| 5 | B Bhaskar Rao,Warangal | | |
| 6 | S Chakrapani,Consumer Council,Warangal | | |
| 7 | Tirupathi,Warangal | Individual | 13 - 14 |
| 8 | Federation of Telangana & Andhra Pradesh Chambers of Commerce & Industry | Group - "B" | 15 - 93 |
| 9 | Telangana Spinning and Textile Mills Association,S.P.Road,Secunderabad | | |
| 10 | Telangana Spinning and Textile Mills Association,S.P.Road,Secunderabad | | |
| 11 | N Bhuma Reddy , Adilabad | Individual | 94 |
| 12 | The Khammam Granite Slab Factory Owners Association,Khammam | Group - "C" | 95 |
| 13 | V.Ravi Kumar,Khammam | | |
| 14 | Vodafone South Ltd,6th Floor , Varun Towers -2,Begumpet,Hyd | Individual | 96 |
| 15 | M.Venugopal Rao,Senior Journalist & Convener , Center for Power Studies, Balkampet Road,Ameerpet,Hyd | Individual | 97-125 |
| 16 | Kodanda Reddy,Telangana Pradesh Congress Committee | Individual | 126-143 |
| 17 | M R Prasad,Flat No.308,nirmala Towers,Dwarakapuri Colony,Panjagutta,Hyd(Ferro Alloys) | Individual | 144-153 |
| 18 | M Thimma Reddy,Peoples Monitoring Group on Electricity Regulation,Kakatiya Nagar,Hyd | Individual | 154-179 |
| 19 | CE/ Coal & Commercial, AP Genco | Individual | 180-181 |
| 20 | K Santosh Kumar,Singapore Township,Ghatkesar | | |
| 21 | G Gopal Reddy,Mega Enclave,Hyd | | |

| Sl.No. | Name of the Objector | Group/Individual | Page No. |
|---|---|---|---|
| 22 | Ranga Reddy,Toramamidi,Ranga Reddy | | |
| 23 | Laxma Reddy,Toramamidi,Ranga Reddy | | |
| 24 | Muralidhar Reddy,Karivemula,Medak | | |
| 25 | D Narasimha Reddy,Kasala,Medak | | |
| 26 | P Sadananda Reddy,Shivampet,Medak | | |
| 27 | P Narasimha Reddy,Nandikandi,Medak | | |
| 28 | B Madhusudhan Reddy,Sharadanagar,Hyd | | |
| 29 | A Surender Reddy,Nallakunta,Hyd | | |
| 30 | K Sai Reddy,Nallakunta,Hyd | | |
| 31 | G Chenna Reddy,Mehaboobnagar | | |
| 32 | J Sriranga Rao,Shivam Road,Hyd | | |
| 33 | M Ramprasad , Nallakunta | | |
| 34 | D Ramu,Nallakunta | | |
| 35 | M Sreedhar REddy,Nallakunta | | |
| 36 | P Anji Reddy,Nallakunta | | |
| 37 | B Ashok Yadav,Kottur,Mehaboobnagar | | |
| 38 | Sharanappa,Balanagar,Mehaboobnagar | | |
| 39 | L Prabhakar Reddy,Mehaboobnagar | | |
| 40 | K Jagpal Reddy,Mehaboobnagar | | |
| 41 | P Sreenivas REddy,Mehaboobnagar | | |
| 42 | K Krishna Reddy,Mehaboobnagar | | |
| 43 | G Mallappa,Parigi,Ranga Reddy | | |
| 44 | S Subba Reddy,Parigi,Ranga Reddy | | |
| 45 | K Ambati Reddy,Vikarabad,Ranga Reddy | | |

| Sl.No. | Name of the Objector | Group/Individual | Page No. |
|---|---|---|---|
| 46 | K Mal Reddy,Vikarabad,Ranga Reddy | | |
| 47 | Chandrakant Chary,Tandur,Ranga Reddy | | |
| 48 | P Ramachandra Reddy, Tandur, Ranga Reddy | | |
| 49 | N Narsi Reddy,Nalgonda | | |
| 50 | B Indra Reddy, Nalgonda | | |
| 51 | B Danaiah,Nalgonda | | |
| 52 | P Satti Reddy,Nalgonda | | |
| 53 | Bhupal Reddy,Nalgonda | | |
| 54 | K Ananta Reddy,Sherilingam Palli,Hyd | | |
| 55 | K Venkat REddy,Nalgonda | | |
| 56 | N Satyanarayana Reddy,Nalgonda | | |
| 57 | M Satyanarayana REddy,Nalgonda | | |
| 58 | K Koteswara Rao,Nalgonda | | |
| 59 | K Muralimohan Reddy,Ramantapur,Hyd | | |
| 60 | K Malla Reddy,Velgatoor,Karimnagar | | |
| 61 | G Prasada Rao,Gollapalli,Karimnagar | | |
| 62 | M Mal Reddy,Ramadugu,Karimnagar | | |
| 63 | B Laxma Reddy,Ramadugu,Karimnagar | | |
| 64 | Ashok Reddy,Karimnagar | | |
| 65 | Papi Reddy,Karimnagar | Group - "D" | 182-190 |
| 66 | N Narayana Reddy,Karimnagar | | |
| 67 | Devayyadyapa,Karimnagar | | |
| 68 | E Rajender,Karimnagar | | |
| 69 | D Ravi,Karimnagar | | |

| Sl.No. | Name of the Objector | Group/Individual | Page No. |
|---|---|---|---|
| 70 | D Ramu,Nallakunta | | |
| 71 | Malala Rao,Karimnagar | | |
| 72 | Sambashiva Reddy,Warangal | | |
| 73 | K Raghottam Reddy,Warangal | | |
| 74 | K Yadav Reddy,Venkatapur,Warangal | | |
| 75 | M Srinivas REddy,Mulugu,Warangal | | |
| 76 | N APpa Rao,Khammam | | |
| 77 | Nageswara Rao,Bonakal,Khammam | | |
| 78 | K Ramakoswara Rao,Bonakal,Khammam | | |
| 79 | Hanumantha Rao,Nizamabad | | |
| 80 | Vittal Rao,Nizamabad | | |
| 81 | Venkat Reddy,Nizamabad | | |
| 82 | Vittal Reddy,Nizamabad | | |
| 83 | S Rajeswara Reddy,Nizamabad | | |
| 84 | ANanda Rao,Nizamabad | | |
| 85 | M Sreedhar Reddy,Nallakunta | | |
| 86 | A Surender Reddy,Nallakunta | | |
| 87 | K Sai Reddy,Nizamabad | | |
| 88 | J Sriranga Rao,Shivam Road,Hyd | | |
| 89 | M Ramprasad , Nallakunta | | |
| 90 | G Gopal Reddy,Mega Enclave,Hyd | | |
| 91 | P Anji Reddy,Nallakunta | | |
| 92 | Surender Reddy,Karimnagar | | |
| 93 | Malla Reddy,Karimnagar | | |

| Sl.No. | Name of the Objector | Group/Individual | Page No. |
|---|---|---|---|
| 94 | P Anil,Karimnagar | | |
| 95 | N Mallayya,Karimnagar | | |
| 96 | Haragopal,Karimnagar | | |
| 97 | Narender Reddy,Hanamkonda | | |
| 98 | Srinivas Reddy,Hanamkonda | | |
| 99 | Ranga Reddy,Hanamkonda | | |
| 100 | Upender REddy, Hanamkonda | | |
| 101 | Shanti Reddy,Hanamkonda | | |
| 102 | Tirupathi Reddy,Warangal | | |
| 103 | K Laxma Reddy,Hanamakonda | | |
| 104 | L Jalandhar REddy,Hanamakonda | | |
| 105 | S Surender REddy,Warangal | | |
| 106 | K Raju,Warangal | | |
| 107 | K Ram Reddy,Warangal | | |
| 108 | K Samaiah,Warangal | | |
| 109 | P Raji Reddy,Warangal | | |
| 110 | Kotaiah,Khamma | | |
| 111 | K Raghu,Coordinator,TJAC,Hyderabad | Individual | 191-215 |
| 112 | B Chandra Reddy,Telangana Rythu Sangam,Jawahar Nagar,Hyd | Group "E" | 216-218 |
| 113 | S Mallareddy,RTC X Roads,Musheerabad | | |
| 114 | K Rangaiah,Vidya Nagar,Hyderabad | Individual | 219-223 |
| 115 | M K Gupta, South Central Railways | Group "F" | 224-234 |
| 116 | South Central Railways, Secunderabad | | |
| 117 | N Venugopal Reddy,Hanmakonda,Warangal | Individual | 235-236 |

| Sl.No. | Name of the Objector | Group/Individual | Page No. |
|---|---|---|---|
| 118 | Addanki Dayakar,Secunderanad | Individual | 237-238 |
| 119 | G Sreenu Mudiraj,Vanasthalipuram,Hyd | Individual | 239 |
| 120 | S M S Rao,Co - head Groups Coordinator,Liberty X Roads,Hyd | Individual | 240 |
| 121 | D Ramu,Nallakunta,Hyd | Individual | 241-242 |
| 122 | MD.Munawar Chand,Musheerabad,Hyd | Individual | 243 |
| 123 | K R C Reddy, Singareni Colony,Hyd | Individual | 244-245 |
| 124 | Dr.P.Rama Devi,Begumpet,Hyd | Individual | 246-247 |
| 125 | P Padma,Gandhi Nagar,Hyd | Individual | 248-249 |
| 126 | A Sudheer Reddy, Kndapur,Sher Lingampalli,Hyd | Group "G" | 250 |
| 127 | Kavali Ramulu,Malakpet,Hyd | | |
| 128 | P Anji Reddy,Nallakunta,Hyd | Group "H" | 251-255 |
| 129 | M Sreedha Reddy,Nallakunta,Hyd | | |
| 130 | Dr.L Muralidhar,Jana Vignana Vedika and Praja Science Vedika | Individual | 256-260 |

**2015-16 సంవత్సరానికి సమగ్ర ఆదాయ ఆవశ్యకత మరియు ప్రతిపాదిత ఛార్జీల పైశ్రీ కొత్తూ రి రాజుప్రదాన కార్యదర్శి, భారతీయ కిసాన్ సంఘ్ గారి**

**అభ్యంతరముల / సూచనలకు సమాధానములు**

**చిరునామ: # 5-72, ఏలేటి రామయ్య పల్లి (గ్రామం), నవాబుపేట (పోస్టు), చిట్యాల (మండలం), వరంగల్ జిల్లా - 506 356 తెలంగాణా రాష్ట్రం**

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| 1. | దేశంలో ఎక్కువ శాతం ప్రజలు వ్యవసాయం పై ఆధారపడి జీవనం సాగిస్తు న్న వారికి అన్ని సమస్యలతో పాటు విద్యుత్ సమస్యలు కూడా ఎక్కువగా ఉన్నవి రాత్రిపూట విద్యుత్ పంపిణి చేస్తే రైతులు చేనుకు నీరు ఎలా పారిస్తా రు పాములు, విశపురుగులు, క్రూరజంతువుల వలన ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంది. కావున సరఫరా ఉదయం నుండి సాయంకాలం వరకు మాత్రమే నాణ్యమైన, హెచ్చుతగ్గు లు లేని నిరంతరాయంగా తప్పని సరిగా 7 గంటల విద్యుత్ సరఫరా చేయగలరని మనవి చేసుకుంటున్నా ము. | విద్యుత్ సరఫరా మరియు డిమాండ్ కు మధ్య వ్యత్యాసం దృష్టిలో ఉంచుకొని విద్యుత్ వ్యవస్థను ( ) సమర్థవంతంగా నిర్వహించుటకుగాను వ్యవసాయ విభాగానికి రోజుకు 6 నుండి 7 గంటల విద్యుత్ సరఫరాను రెండు పర్యాయాలుగా అందిస్తూ అందులో ఒక దఫా ఉదయం వేళలో అందించడం జరుగుతున్నది. |
| 2. | సరఫరా సమయంలో L.C తీసుకుంటున్నా రు. ఇది పదే పదే జరగడం వలన పారిన పోలమే పారుతున్నది. దయచేసి నివారించాలి. ప్రస్తు తం వ్యవసాయ శాఖ వారు వారి వద్ద రైతు యొక్క పేరు, చరవాణి, చిరునామా మొదలగు వివరాలు నమోదు చేసుకుని వారి యొక్క నంబరుకు మిస్ కాల్ ఇస్తే ఆయా మార్కెట్లో వివిధ వ్యవసాయ ఉత్పత్తు ల ధరలను రైతులకు పంపిస్తు న్నారు. ఇదే విధంగా దగ్గర్లోని రైతు వారి యొక్క పూర్తి వివరాలు నమోదు చేసుకుని ఒక మిస్ కాల్ ఇస్తే విద్యుత్ సరఫరా ఎప్పుడు పోతుందో వస్తు ందో చరవాణికి సంబందిత ఎక్స్ చేంజ్ నుండి వివరాలు పంపించాలి. తద్వారా రైతు విద్యుత్ కోసం ఎదురుచుడకుండా ఎప్పడు వస్తు ందో తెలుసుకాబట్టి తను పనులు చూసుకుంటాడు. | వ్యవసాయ విద్యుత్ సరఫరా సమయంలో ఎలాంటి LC ఇవ్వడం జరగదు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమేLC ఇవ్వడం జరుగుతుంది. ఏ వినియోగాదారుడైనా టోల్ ఫ్రీ నెంబర్ 18004250028 ద్వార తమ ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చు. దీని పై పత్రికల ద్వారా విస్తృత ప్రచారం చేయడమైనది. సత్వర సేవలను వినియోగదారులకు అందించడానికి గాను 1,118 సిమ్ కార్డులను లైన్ మెన్ స్థాయి వరకు ఇచ్చి ఈ నంబర్లను గ్రామ పంచాయితీ కార్యాలయాలలో ప్రదర్శించబడినవి అలాగే వార్తా పత్రికలలో ప్రచురించబడినవి. |

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| 3. | ప్రస్తుతం చాలా వరకు AGL DTRలు Angularలపై ఎత్తుగా ఉన్నవి DTRలు కాలిపోయిన సమయంలో వాటిని వాహనాలల్లో దించడానికి chain pull అవసరం అవుతున్నది. ఈ chain pull సబ్ స్టేషన్లో లేవు కావున పైన ఉన్న DTRల నన్నింటిని (గద్దె) కట్టిం క్రిందకి పెట్టాలి లేదా సబ్ స్టేషన్లకు chain pull సరఫరా చేయాలి. లా DTRలు రంధ్రాలు పడి M-Seal పెట్టి ఉన్నవి వాటి ద్వారా oil కారుతున్న . వీటి స్థానంలో కొత్తవి మార్చాలి oil వృధాని అరికట్టాలి. మా చిట్యాల సబ్ స్టేషన్లో విద్యుత్ సిబ్బం తక్కువగా ఉన్నారు. రైతులకు సరి అయిన సమయంలో సేవ చేయలకపోతున్నారు. దయచేసి సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమించాలని BKS కోరుకుంటుంది. | కాలిపోయిన ట్రాన్స్ ఫార్మర్ స్థానంలో 48 గంటల వ్యవధిలో పని చేయు ట్రాన్స్ ఫార్మర్ ను అమర్చుట సంస్థ యొక్క బాధ్యత. సంస్థ వారు ఎప్పటికప్పుడు తనిఖీలను నిర్వహించి గుర్తించిన లోపాలను ఎప్పటికప్పుడు సరిచేయడం జరుగుతున్నది. ప్రభుత్వ ఆదేశాల మేరకు సంస్థ వారు ఎప్పటికప్పుడు క్షేత్ర సిబ్బందిని నియమించడం జరుగుతున్నది. సిబ్బంది కొరతను అధిగమించడానికి చిట్యాల మండలానికి ఇద్దరు తాత్కాలిక సిబ్బందిని నియమించడం జరిగినది. |
| 4. | AGL DTRలకు సంబంధించి లగ్గులు, బుష్లు, కేబుల్స్ (cables) విద్యుత్ శాఖ రిపేర్ల నిమిత్తం సరఫరా చేస్తు ందా లేదా? ఎందుకంటే మా AE గారు ADE గారు ఇవి సరఫరా లేవు, మీరు కొనుక్కోవాలి అంటున్నారు. మరి మేమే కొనుక్కోవాలా? చాలా DTRల cables కాలిపోయినవి, వాటి స్థానంలో lock cover లేని aluminum cables వేస్తున్నారు ఇవి తొందరగా పాడవుతున్నవి. DTRల యొక్క on/off switchలు సరిచేసి, లేని వాటికి కొత్తగా బిగించాలి. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే సరఫరా నిలిపివేసి ప్రమాదాన్ని చాలా వరకు నివారించవచ్చు. చాలా వరకు స్తంబాలు శిధిలావస్థలో ఉన్నవి, ప్రక్కకు ఒరిగినవి వాటి స్థానంలో కొత్తవి మార్చి, ఒరిగినవాటిని నిటారుగా చేయాలి. చాలా వరకు తీగలు క్రిందకి ఉన్నవి వాటిని లాగి middle poles వేయాలి. ప్రమాదాలను నివారించాలి. | చెడిపోయిన డిస్ట్రిబ్యుషన్ ట్రాన్స్ ఫార్మర్ ను నిర్ణీత సమయంలో మరమ్మతులు చేసి వినియోగదారునికి మెరుగైన సేవలను అందించుటకు లైసెన్సీ ఎప్పటికప్పుడు సమీక్షించుకొని తదనుగుణంగా చర్యను చేపట్టడం జరుగుతున్నది. రైతులను ఎలాంటి సామానులను కొనుక్కోమని చెప్పడం లేదు.<br>AB switch లను ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయడం జరుగుతున్నది.<br>ఈ ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి 2015వరకు 6,797 AB switch లకు మరమ్మతులు చేయడం జరిగినది.<br>ఈ FY 2014-15 సంవత్సరంలో ఫిబ్రవరి మాసం వరకు 4,177 Middle poles స్థాపించం జరిగింది. మొత్తం రూ.24 కోట్లతో ప్రతి |

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| | | విద్యుత్ సహాయక ఇంజనీర్ కార్యాలయ పరిధిలో సరాసరి 200 middle poles స్థాపించుటకు చర్యలు చేపట్టబ నవి. |
| 5. | విద్యుత్ సిబ్బందికి సబ్ స్టేషన్ వద్దనే quarters నిర్మించి నిత్యం రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలి సబ్ స్టేషన్లో వేలిముద్ర యంత్రం ద్వారాattendance తీసుకోవాలి. **CGRF** లను నెలకు ఒక సారి ప్రతి మండల కేంద్రంలో పెట్టాలి జిల్లా స్థాయి అధికారులందరూ విధిగా దీనిలో పాల్గొనాలి వీటిపై విస్తృత ప్రచారం చేయాలి. వీటి యొక్క వివరాలు విద్యార్ధి దశనుంచే అర్ధమయ్యేలా పాట్యంశాల్లో చేర్చాలి అసలు CGRF ఉంది అనే విషయం చదువురాని, చదువుకున్న, చాలా మంది ప్రజలకు తెలియదు. దిని గూర్చి విస్తృత ప్రచారం ముఖ్యంగా పల్లెల్లో చేపట్టాలి విద్యుత్ శాఖకు సంబంధించి పౌర సేవా పత్రం అమలు board లను విద్యుత్ కార్యాలయాల్లో మరియు జనం ఎక్కువగా ఉండే కుడల్లల్లో ఏర్పాటు చేసి రైతుల్లో ప్రజల్లో చైతన్యం తేవాలి. | డిస్కాం సిబ్బంది అందుబాటులో ఉంటూ 24 గంటలు నిరంతరంగా మరియు అత్యవసర పరిస్థితులలో విధులు నిర్వహించడం జరుగుతున్నది.<br>CGRF సమావేశాలను ప్రతి నెల డివిజన్ స్థాయిలో నిర్వహించడం జరుగుతున్నది.<br>విద్యుత్ శాఖకు సంబంధించి ప్రతి కార్యాలయం లో పౌర సేవా పత్రం అమలు board లను ఏర్పాటు చేయడం జరిగినది. |
| 6. | విద్యుత్ హెచ్చు తగ్గుల వల్ల మోటార్లు కాలిపోతున్నాయి ఒక DTR కి ఎంత load ఉండాలో అంతే ఉంచి మిగతా ఎక్కువగా ఉన్న మోటర్లకు అదనపు DTR అమర్చాలి. Sanction లేని పంపు సెట్లకు నామ మాత్రపు ఫీజుతో క్రమబద్దీకరించాలి | నాణ్యమైన విద్యుత్ ను అందించడానికి అధిక లోడు కలిగిన DTR లను గుర్తించి వాటి స్థానంలో అధిక సామర్ధ్యం DTR లను అమర్చుట మరియు అదనపు DTR లను ఏర్పాటు చేయడం జరుగుతున్నది. 2014-15 సంవత్సరంలో 7,452 అదనపు DTR లను అమర్చడం జరిగినది మరియు 2,301 అధిక సామర్ధ్యం గల DTR లను ఏర్పాటు చేయడమైనది. |
| 7. | AGL DTR లు చాలా వరకు రైతుల యొక్క వ్యవసాయ భూములల్లో ఉన్నవి దాని క్రింద పంట | విద్యుత్ చట్టం ప్రకారం విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు స్థాపించ |

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| | వేసే అవకాశం లేదు. నష్ట పోతున్న భూమికి (పంటకి) ఏమైనా నష్ట పరిహారం చెల్లిస్తారా? విద్యుత్ హెచ్చు తగ్గు లను కొలవడానికి సిబ్బందికి meter లు ఇవ్వాలి. తరచుగా check చెయ్యాలి. | బడుచున్నవి.<br>విద్యుత్ హెచ్చు తగ్గు లను కొలవడానికి (Tong Tester)అను పరికరం అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయం లో అందుబాటులో ఉన్నది. |
| 8. | ఆరోగ్య శాఖకి సంబంధించి 108 అంబులెన్స్ మాదిరి విద్యుత్ శాఖకి కుడా call center పెట్టి రెండు DTR లను తీసుకువెళ్ళే vehicle మరియు 4 గురి సిబ్బంది 24/7 అందుబాటులో (substationలో) ఉంచాలి. Call center phone చేస్తే 1 గంటలో DTR తీసుకు వచ్చి మరమ్మత్తు చేసే విధంగా ఉండాలి రెండు రోజులులు నీరు లేదంటే చాలా పంట నష్ట పోయే ప్రమాదం ఉంది. | కాలిపోయిన/ చెడిపోయిన DTR ను పట్టణ ప్రాంతాలలో 24 గంటలలోపు మరియు గ్రామీణ ప్రాంతాలలో 48 గంటలలోపు మార్చబడుచున్నవి. |
| 9. | Earth pits House purpose and AGL సరిగ్గా లేవు ఇళ్ళలో షాక్ లు వస్తు న్నవి ఫ్యాన్లు కాలిపోతున్నవి. DTR పాడవుతున్నవి. వీటిని సరిచేయాలి. అసలు earth pit అనేది ఎలా ఉండాలి అనగా - X వె లోతు అందులో ఏమి వెయ్యాలి దీని పై చాలా వరకు అవగాహన లేదు, దీనిని గూర్చి సిబ్బందికి వినియోగదారులకు తెలియపరచగలరు, అవగాహన కల్పించగలరు. చాలా poles యొక్క support cables తుప్పు పట్టి పాడైనవి. వీటిని సరిచేయాలి. | ఒక్కొక్క ట్రాన్స్ ఫార్మర్ కు రెండు GI లేదా CI పైపులు వేసి బెంటోనైట్ పౌడర్ ఎర్త్ గుంతలలో నింపి మంచి ఎర్తింగ్ చేయడం జరుగుతున్నది. పాడైన ఎర్త్ లను తనిఖి చేసి మార్చుటకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. అర్జీదారుని దృష్టిలో ఏదైనా ఉన్నట్లయితే సంబందిత సిబ్బందికి తెలియపరచినచొ తగు చర్యలు తీసుకోనబడును మరియు DTR ల నిర్వహణ ఎర్తింగ్ గురించి సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతున్నది. |
| 10. | విద్యుత్ పొదుపులో భాగంగా LED Bulbs 99% రాయితీతో వినియోగదారులందరికీ అందించాలి. వాటి యొక్క లాభాలు వివరించాలి. అలాగే 99% రాయితీతో విద్యుత్ పంపు సెట్లను solar అనుసంధానం చేయాలి. కనీసం విద్యుత్ ఆధాకి కెపాసిటర్లను ఉచితంగా అందించాలి. | ఇది ప్రభుత్వ విధానమైన నిర్ణయం లైసెన్సీ పరిధిలో లేని అంశము. |

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| | | |
| 11. | AGL SC నంబర్లు చాలా వరకు చాలా కాలం క్రితం భూమి అమ్మిన లేదా చనిపోయిన వారి పేరు మీద ఉన్నవి. వీటిని ప్రస్తుతం ఆ భూమి పై ఉన్న రైతు పేరు పైDepartment వారే మార్చాలి. | వినియోగదారుని పేరు మార్పు కొరకు సంభందిత పత్రాలతో మరియు రుసుము చెల్లించి ఈ-సేవా కేంద్రంలో దరఖాస్తు చేసినచో తగు చర్య తీసుకోనబడును. |
| 12. | బిల్లు బకాయి పూర్తిగా చెల్లించకుండా ఉంటె అనగా బిల్లు లో ఉన్న మొత్తం బిల్లు చెల్లించకపోతే (ఒక రూపాయి లేదా ఒకే పైసా ఉన్నా బాకీ) తదుపరి నెలలో 25 రూపాయలు అదనపు రుసుం వడ్డిస్తున్నారు(పూర్తిగా చెల్లించనందుకు) ఇది ఎంతవరకు సమంజసం దీనిని సరి చేయగలరు. | ధరల ఉత్తర్వును అనుసరించి అపరాధ రుసుము వసూలు చేయడం జరుగుతున్నది. |
| 13. | విద్యుత్ మోటార్ల బిల్లులు చెల్లించమని అడగకుండా విద్యుత్Bills చెల్లించాలని సరఫరా నిలిపి వేస్తున్నారు ఇది ఎంతవరకు సమంజసం ముందస్తు సమాచారం ఇవ్వాలి కదా? ఉదా: ఒక DTR పైన 15 పంపు సెట్లు ఉంటె10 మంది రైతులు బిల్లులు చెల్లిస్తే సరఫా ఇవ్వకుండా మొత్తం అందరు చెల్లించాలి అప్పుడే సరఫరా ఇస్తాం అని సిబ్బంది అంటున్నారు ఇది సరిఐయనది కాదు. దయచేసి ఒక వారం ముందు చాటింపు చేసి ఆ తర్వాత చర్యలు తీసుకోవాలి. | విద్యుత్ కస్టమర్ చార్జీ వినియోగదారుని పంపిణీ చేసిన తరువాతనే కస్టమర్ చార్జీ వసూలు చేయడం జరుగుతున్నది. విద్యుత్ కస్టమర్ చార్జీ చెల్లించని వినియోగదారునికి నిర్ణీత గడువు తదుపరి విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతున్నది. విద్యుత్ బకాయిలు సకాలం లో చెల్లించి సంస్థకు సహకరించ గలరు. |
| 14. | Housing కాని AGL కాని single phase DTR లను తీసివేయాలి. వీటి వలన చాలా వరకు ప్రమాదాలు జరుగుచున్నవి. Earth substation నుండి పంపిణి చేయాలి. | విద్యుత్ సరఫరా మరియు డిమాండ్ కు మధ్య వ్యత్యాసం దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో గృహ వినియోగానికి విద్యుత్ సరఫరా అందించుటకు సింగల్ ఫేజ్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయబడినవి సబ్ స్టేషన్ నుండి ఎర్త్ వైర్ లాగడం అధిక మొత్తం లో ఖర్చుతో కూడుకొన్న పని. దఫాల వారిగా ఈ పనిని చేపట్టడం జరుగుతున్నది. ఇప్పటివరకు 137 కిలోమీటర్ల లైన్ లాగడం జరిగినది. |

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| | | |
| 15. | విద్యుత్ connection ఉన్న ప్రతి రైతు పేరు మీద department 10 లక్షల ఉచితంగా ప్రమాద భీమ చేయించాలి. ఇది రైతు యొక్క కుటుంభానికి పశువులకు, ఎద్దు లకు వర్తింప చేయాలి | లైసెన్సీ పరిధిలో లేని అంశము. |
| 16. | విద్యుత్ సిబ్బందికి ఇచ్చే లంచాలతో రైతులు వేగలేకపోతున్నారు ప్రతి పనికి ఇంత రేటు అని దీనిని చట్టబద్దం చేస్తా రా? | సంబందిత సిబ్బందిపై పై అధికారులకు ఫిర్యాదు చేయగలరు. క్రమ శిక్షణ చర్యలు తీసుకోనబడును. |
| 17. | ప్రతిరోజు దిన పత్రికలల్లో ఏదో ఒక చోట విద్యుత్ ప్రమాదాలు జరుగుచున్నవి చాలా వరకు విద్యుత్ వృధా అవుచున్నది. కావున, విద్యుత్ కి సంబందించిన అవగాహనా కార్యక్రమాలు, కలాజాతలు, వాల్ రైటింగ్, గోడ పత్రికలు, పంప్లేట్స్ లు వీటి ద్వారా మరియు ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలి. టికి ఎక్కువగా నిధులు వెచ్చిస్తే చాలా వరకు ప్రమాదాలు నివారించవచ్చు. ముఖ్యంగా పల్లె ల్లో ని పై ఎటువంటి అవగాహన కార్యక్రమాలు లేవు. ని పై సమగ్రంగా ఒకే booklet print చేసి ఉచితంగా పంపిణి చేయగలరని BKS విజ్ఞప్తి చేస్తు న్నది | విద్యుత్ ఉప కేంద్రాల వారి కమిటి సమావేశాలు మరియు రైతు చైతన్య యాత్రలు, కర పత్రాల ద్వార విద్యుత్ ప్రమాదాల పై ప్రచారం చేయడం జరుగుతున్నది. |
| 18. | DTR ల పై Toll Free No. వ్రాయాలి. ఆ DTR యొక్క పరిధిలో ఎన్ని టర్లు ఉన్నాయో SC Nos. యొక్క board ఏర్పాటు చేయాలి. ప్రతి **pole** వద్ద ఆ యొక్క SC No. వేయాలి. గ్రామాల్లో చాలా వరకు వీధి లైట్లు day అంతా వెలుగుతున్నాయి. వీటిని సరిచయాలి. | వీధి దీపాల నిర్వహణ బాధ్యత స్థానిక సంస్థలకు సంబందించినది. లైసెన్సీ పరిధి లో లేని అంశము.<br>Toll Free No. విద్యుత్ బిల్లు పైన ముద్రించబడినది |
| 19. | ధరల ప్రతిపాదనలు, ధరల ఉత్తర్వులే కాక ఇతర అన్ని రకాల ఉత్తరప్రత్యుత్తరాలు ఇతర వ్యవహారాలు రాష్ట్ర బాష అయిన తెలుగులోనే జరిపి మెజారిటి వినియోగదారులకు అసౌకర్యం కలగకుండా చేయాలి. | ధరల ప్రతిపాదనల సంగ్రహమును మరియు అర్జీ దారుని అభ్యంతరాలకు సమాధానాలు తెలుగులో అందించడం జరుగుతున్నది. |
| 20. | చిట్యాల గ్రామం పంచాయితీ పరిధిలోని ఏలేటి రామయ్య పల్లి గ్రామానికి 24 గంటల single phase విద్యుత్ సౌకర్యం ఇస్తా మని అప్పటి CMD గారు పత్రికాముఖంగా చెప్పినారు. Linemen estimation | తగిన చర్యలు తీసుకోనబడును. |

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| | వేసి పంపినారు ఇంతవరకు మాకు 24 గంటల విద్యుత్ ఇవ్వలేదు. దయచేసి Hamlet village అయిన మా గ్రామానికి నిరంతర విద్యుత్ అందించగలరు. అంతకు ముందు 2 రెండు నెలలకే ఒక సారి విద్యుత్ bills వారు. ఇప్పుడు 1 ఒక నెలకే bills స్తు న్నారు ఎందుకు ఇలా నెలకే ఒక సారి bills స్తు న్నారు పట్టణాల్లో మాదిరి గ్రామాలకు నిరంతర విద్యుత్ ఇవ్వాలి ఒకే billing ఉన్నప్పుడు ఈ వివక్ష ఎందుకు**?** | |
| 21. | ERC వారు నిర్వహించే బహిరంగ విచారణలల్లో మాట్లా డే వారందరికీ అవకాశం ఇవ్వాలి రోజులు పోడిగించాలి. | గౌరవ కమీషన్ వారి పరిధిలోని అంశము. |
| 22. | వ్యవసాయ రంగంలో నిర్మించే అన్ని DTRల ఫీడర్ల పనిని వేగవంతం చేయాలి. ఆలస్యం చేసిన కాంట్రాక్టర్లపై తగు చర్య తీసుకోవాలి. కొత్తగా వేసే DTR లు మరియు రిపేర్ చేసే **D**TR లకు సంబంధించి తత్సంబంధిత రైతులచే ఏ పనిని ఎంత కాలం చేసినారు. నికి అయిన అంచనా ఖర్చును కుడా రైతులకు తెలియచేసి వారితో దృవీకరణ చేసుకున్న తరువాతనే కాంట్రాక్టర్లకు చెల్లింపులు జరగాలని BKS కోరుకుంటుంది. | కాంట్రాక్టర్ లకు అప్పగించిన విద్యుత్ పనులు మొదలైనవి నిర్ణీత కాలవ్యవధిలో పూర్తీ అయ్యే విధంగా తగు చర్యలు తిసుకోనబడుతున్న మరియు చెల్లింపులు నియమ నిబంధనలను అనుసరించి చేయడం జరుగుతున్నది. . రైతులు ఎలాంటి పనులు చేయనవసరం లేదు. ఒకవేళ ఏమైనా ఉంటె సంబందిత అధికారుల దృష్టికి తీసుకు రాగలరు |
| 23. | జాతీయ సంపద అయిన బొగ్గు**,** గ్యాస్ ప్రైవేట్ పరం చేయడానికి మేము వ్యతిరేకం వాటి వాడకాన్ని వాటి ధరలను సమీక్షించడానికి అఖిల బారత స్థాయిలో బహిరంగ విచారణలు జరపాలి. వాటిని నియంత్రించకుండా పెరిగే విద్యుత్ ధరలను నియంత్రించ లేము. జల విద్యుత్ మరియు గ్యాస్ అధారిటి విద్యుత్ ప్రాజెక్ట్ లపై నిర్మాణ ఖర్చులపై కుడా బహిరంగ విచారణ సమీక్షించాలి. దానితో విచ్చల విడిగా చేసే చెల్లింపులను నియంత్రించి తద్వారా ఫిక్స్డ్ చార్జీలను తగ్గించవచ్చు సాంప్రదాయేతర విద్యుత్‌ను ప్రోత్సహించాలని వేడుకొంటున్నాము. | సౌర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించే క్రమంలో, ప్రభుత్వం సౌర విద్యుత్ విధానాన్ని జారి చేసింది మరియు భవనాల పైకప్పు పై నెలకొల్పే 3 KW నుండి 500 KW సౌర విద్యుత్ వ్యవస్థ ఏర్పాటునకై 20% రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడిని ప్రకటించడం జరిగింది మరియు 30% కేంద్ర ప్రభుత్వం సబ్సిడిని ప్రకటించడం జరిగింది. ఇప్పటివరకు సంస్థ పరిధిలో 300 KW భవనాల పై |

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| | | కప్పు పై సౌర విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసి నెట్ మీటర్లను బిగించడమైనది. సంస్థ పరిధిలో 21 MW సౌర విద్యుత్ వ్యవస్థలను నెలకొల్పబడినవి. 45 MW సౌర విద్యుత్ కొనుగోలుకు ఒప్పందాలు అమలులో ఉన్నవి. ఇంకా 22 MW సౌర విద్యుత్ కొనుగోలుకు ఒప్పందాలు జరుగుచున్నవి. |
| 24. | విద్యుత్ బిల్లు లు కట్టడం సామాన్యునికి భారంగా ఉన్నది 200 యూనిట్ల వరకు బిల్లు లను పెంచవద్దని మనవి చేస్తు న్నాము | గృహ వినియోగదారులకు నెలకు 100 యూనిట్ల వరకు దరల పెంపును ప్రతిపాదించలేదు మరియు 100 యూనిట్ల పై 200 యూనిట్ల వరకు వినియోగించే వినియోగదారులకు కేవలం 4% నామ మాత్రపు పెంపును ప్రతిపాదించడమైనది. |

**2015-16 సంవత్సరానికి సమగ్ర ఆదాయ ఆవశ్యకత మరియు ప్రతిపాదిత ఛార్జీల పై కోడెల సమ్మయ్య, జిల్లా అధ్యక్షులు భారతీయ కిసాన్ సంఘ్ గారి అభ్యంతరముల / సూచనలకు సమాధానములు**

**చిరునామ: చిట్యాల (పోస్టు), చిట్యాల (మండలం), వరంగల్ జిల్లా - 506 356 తెలంగాణా రాష్ట్రం**

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| 1. | చాలా మంది రైతులు విద్యుత్ కనెక్షన్ల కొరకు DDలు కట్టినారు ఇంతవరకు కనెక్షన్ ఇవ్వలేదు. కారణాలు ఎంటి? ఎప్పుడు ఇస్తారు? | DD లు కట్టిన వినియోగదారులకు విద్యుత్ కనెక్షన్లను ఇవ్వడం జరిగింది. |
| 2. | Substationలో (Chityala) ఫీడర్ మార్చే blades మంటలు వచ్చి పాడైనవి. వీటి గురించి నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ ERC లో చెప్పటం జరిగింది. ఇంట వరకు సరిచేయలేదు. కారణం. | చిట్యాల ఫీడర్ బ్లేడ్లను మార్చడం జరిగినది |
| 3. | వ్యవసాయ విద్యుత్ నిరంతరం 7 గంటలు పగటి పూట ఇవ్వాలి. ఈ రాత్రి కరెంట్ వల్ల చిట్యాల మండల గోపాలపూర్ రైతు విద్యుత్ ఘాతం వల్ల మరణించినాడు. ఇంతవరకు అతనికి నష్టపరిహారం ఇవ్వలేదు. ఇలా ఎంతమంది రైతులు చనిపోవాలి. | విద్యుత్ సరఫరా మరియు డిమాండ్ కు మధ్య వ్యత్యాసం దృష్టిలో ఉంచుకొని విద్యుత్ వ్యవస్థను ( ) సమర్ధవంతగా నిర్వహించుటకు వ్యవసాయ విభాగానికి రోజు 6 నుండి 7 గంటల విద్యుత్ సరఫరాను రెండు పర్యాయాలుగా అందిస్తూ అందులో ఒక దఫా ఉదయం వేళలో అందించడం జరుగుతున్నది.<br>ఈ సంఘటన ఒక నెల క్రితం జరిగినది కానీ పంచనామా మరియు FIR కాపీలు ఇంట వరకు అందలేదు. ఈ పత్రాలు సమర్పిస్తే ఎక్స్ గ్రేషియా వెంటనే మంజూరు చేయబడును. |
| 4. | AGL DTR లకు on/off switches ఏర్పాటు చేయాలి. | AGL DTR లకు AB స్విచ్చులు ఏర్పాటు చేయబడుచున్నవి. |
| 5. | Substation లోగాని DTR లకు గాని మైనర్ వస్తువులు రైతులే తెచ్చుకోవాలి | చెడి పోయిన ట్రాన్స్ ఫార్మర్ విభాగాలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటికి |

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
| --- | --- | --- |
| | అంటున్నారు మా AE గారు మీ నుండి వస్తువులు ఎందుకు ఇవ్వరు? | మరమ్మత్తులు చేయడం జరుగుచున్నది సామానులు సంస్థయే సమకూర్చుతుంది. |
| 6. | మండలంలోని చాలా గ్రామాలల్లో earth pits సరిగ్గా లేక ఇళ్ళకు షాక్ వచ్చి bulbs fans కలిపోతున్నవి, దయచేసి earth సరి చేయగలరు. | ఒక్కొక్క ట్రాన్స్ ఫార్మర్ కు రెండు GI లేదా CI పైపులు వేసి బెంటోనైట్ పౌడర్ ఎర్త్ గుంతలలో నింపి మంచి ఎర్తింగ్ చేయడం జరుగుతున్నది.<br>పాడైన ఎర్త్ లను తనిఖి చేసి మార్చుటకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. |
| 7. | పాత poles, cables స్థానంలో కొత్తవి మార్చాలి. Aluminum cable తెగితే దానికి పట్టే (అతకడానికి) cable రైతులే కొనుక్కోవాలి అంటున్నారు. మీరు ఇవ్వరా? కారణం? | పాడైన పోల్స్ & కేబుల్స్ స్థానంలో కొత్తవి మార్చుటకు సంస్థా పరంగా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. |
| 8. | Jookal మున్నూరు కాపు ఆఫీసు వద్ద ఒక pole చాలా వరకు వంగి ఉన్నది. గురించి AE దృష్టికి తీసుకువచ్చిన సరిచేయలేదు దయచేసి దీనిని సరిచేసి విద్యుత్ ప్రమాదాన్ని నివారించగలరు. | ఇట్టి పోల్ ను 07.03.2015 రోజున సరి చేయడమైనది అని గమనించ గలరు. |
| 9. | ALM లకు నెల నెల జీతాలు ఇవ్వడం లేదు. పని చేయించుకుంటున్నారు. వాళ్ళ జీవనం ఎలా? | ALM లకు ప్రతీ నెలా 1వ తేదీనే జీతాలు వారి ఖాతాలోకి జమ చేయబడుచున్నవి. |
| 10. | మా AE గారు స్థానికంగా ఉండడం లేదు. ఉన్నా పని చేయడం లేదు. నివాసం Hyderabad లో Job Chityala లో దయచేసి AE మార్చండి. | A.E గారు చిట్యాలలో # 3-102, గల ఎస్. రాజేశ్వర్ రావు గారి ఇంటిలో కిరాయికి ఉంటు స్థానికంగా సేవలు అందిస్తున్నాడు |
| 11. | ప్రతి substationలో chain pull ఉండాలి. DTR దించడానికి రైతులకు ని కిరాయి రోజుకు 50 రూపాయలు ఖర్చు అవుతున్నవి. | Chain pulley ప్రతీ సెక్షన్ ఆఫీసులో ఉన్నది. |

| |
|---|
| ప్రతి సెక్షన్ కార్యాలయంలో వ్యవసాయ బావుల ఆర్జీలను జ్యేష్ఠత (seniority) ప్రకారం మంజూరు చేయడం జరుగుతుంది.  ప్రభుత్వ వ్యవసాయ బావుల కనెక్షన్ల లక్ష్యంకు (target) అనుగుణంగా మరియు సెక్షన్ కార్యాలయంలో ఉన్న వ్యవసాయ బావుల జ్యేష్ఠత (seniority) ఆధారంగా సర్వీసును మంజూరు చేయడం జరుగుతుంది. |
| |
| విద్యుత్ సరఫరా మరియు డిమాండ్ కు మధ్య వ్యత్యాసం దృష్టిలో ఉంచుకొని విద్యుత్ వ్యవస్థను(     ) సమర్ధవంతంగా నిర్వహించుటకుగాను వ్యవసాయ విభాగానికి రోజుకు 6 నుండి 7 గంటల విద్యుత్ సరఫరాను రెండు పర్యాయయాలుగా అందిస్తూ  అందులో ఒక దఫా ఉదయం వేళలో అందించడం జరుగుతుంది |
| DTR లన్నిటికీ AB switch లను ఏర్పాటు చేయడం జరుగుతుంది. |

**2015-16 సంవత్సరానికి సమగ్ర ఆదాయ ఆవశ్యకత మరియు ప్రతిపాదిత ఛార్జీల పై కూర సురేందర్ రెడ్డి మండల అధ్యక్షులు, భారతీయ కిసాన్ సంఘ్ గారి అభ్యంతరముల / సూచనలకు సమాధానములు**

**చిరునామా: ఏలేటి రామయ్య పల్లి (గ్రామం), చిట్యాల (పోస్టు), చిట్యాల (మండలం), వరంగల్ జిల్లా - 506 356 తెలంగాణా రాష్ట్రం**

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| 1. | వ్యవసాయానికి విద్యుత్ 7 గంటలు day time లో ఇవ్వాలి. విద్యుత్ సిబ్బందిని పెంచాలి. DTR లన్నిటికీ on/off switch లు ఏర్పాటు చేయాలి. విద్యుత్ హెచ్చు తగ్గు ల మరియు అధిక లోడు నివారణకు కొత్త DTR లను ఏర్పాటు చేయాలి. | విద్యుత్ సరఫరా మరియు డిమాండ్ కు మధ్య వ్యత్యాసం దృష్టిలో ఉంచుకొని విద్యుత్ వ్యవస్థను ( ) సమర్ధవంతంగా నిర్వహించుటకుగాను వ్యవసాయ విభాగానికి రోజుకు 6 నుండి 7 గంటల విద్యుత్ సరఫరాను రెండు పర్యాయాలుగా అందిస్తూ అందులో ఒక దఫా ఉదయం వేళలో అందించడం జరుగుచున్నది.<br>DTR లన్నిటికీ AB switch లను ఏర్పాటు చేయడం జరుగుచున్నది. 12,000 కొత్త AB స్విచ్చులను అందుబాటులో ఉంచబడినది.<br>ఎప్పటికప్పుడు అధిక లోడు DTR లను గుర్తించి అందుకు అదనపు DTR లు ఏర్పాటు చేయడం జరుగుచున్నది. ఈ ఆర్థిక సంవత్సరంలో అధిక లోడు గల DTR లను గుర్తించి 2,301 అధిక సామర్థ్యం గల DTR లను ఏర్పాటు చేయడమైనది. ఇవే కాక అదనంగా 7,452 నూతన DTR లను అమర్చడం జరిగినది. |

## A - గ్రూప్ : అభ్యంతరముల / సూచనలకు సమాధానములు

| క్రమ సంఖ్య | అభ్యంతరములు / సూచనలు | సమాధానములు |
|---|---|---|
| 1. | వినియోగదారుల సంక్షేమ, రక్షణ దృష్ట్యా మనవి చేయునది ఏమనగా, నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యుషన్ కంపెని లిమిటెడ్ పరిధిలో విద్యుత్ చార్జీల పెంపుదల ప్రతిపాదనల పై అభిప్రాయ సేకరణ నిమిత్తము వరంగల్ జిల్లా కేంద్రములోని జిల్లా పరిషత్ తేది12-03-2015 రోజున జరుగు కార్యక్రమములో పాల్గొ నుట గురించి అనుమతించగలరు విద్యుత్ చార్జీల పెంపుదల పై స్వయముగా అభిప్రాయములు, అభ్యంతరాలను మీ ముందు తెలుపుట గురించి మనవి చేయడమైనది. | గౌరవ కమీషన్ వారి పరిధి లోని అంశము. |